## 617 *Praise God from whom all blessings flow*

1. మేళ్లన్ని యిచ్చు దేవునిన్
స్తుతించు సర్వ సృష్టియున్
స్తుతించు మోక్ష సైన్యముల్
పితృ పుత్ర శుద్ధాత్మలన్

- తామస్ కెన్

అను : సి. జేమ్స్

## 618 *Doxology*

1. పితృ పుత్ర శుద్ధాత్మలై
మేళ్లన్ని యిచ్చు దేవుని
స్తుతించు సర్వ లోకమా
స్తుతించు దివ్య సైన్యమా

## 619

1. పితా, సుతా, వరాత్మక !
త్రియేక దేవ నామక !
నిరంతరంబు స్తోత్రము
ఘనంబు నీకే స్తోత్రము

## 620

1. స్తోత్రించుడి సృష్టికర్తన్
తండ్రి గొప్ప ప్రేమను
మన యాగమైన గొర్రెన్
పైని రాజు యాజకున్
ముక్తియూట యైనవాని
జీవకర్తయౌ దేవున్
ఏక దేవుడౌ యెహోవన్
పాడు డేకమౌ హృదిన్

## 621

యెహోవ నిన్ను ఆశీర్వదించి కా - పా - డుగా - క
యెహోవ తన సన్నిధి ప్రకాశింప జేసి - నిన్ను కరుణించుగాక
యెహోవ - నీ - మీద తన సన్నిధి కాంతి నుదయింపజేసి - నీకు
సమాధానము కలుగ జేయుగాక
ఆమెన్ - ఆమెన్ - ఆమెన్ -ఆమెన్ - ఆమెన్ - ఆమెన్ - ఆమెన్

-వై.వందనం విల్సన్





## 622 *Praise to the Lord, the Almighty*

1. ప్రియమైనట్టి నా యాత్మ
స్తోత్రంబు చెల్లింపు
మహిమ శక్తులుగల నా తేని
మన్నింపు
కూడుడిట
వీణెల గానమున
సన్నుతు లొసంగ రండి.
2. సర్వము వింతగ పాలనచేయుచు
నిన్ను
గరుడ విహగ పక్షము లందిడి
మిన్ను
నొరయగా
నడిపి సుఖముగా
నిత్యంబు
గాచిన ప్రభు నుతింపు.
3. ఎంతో చమత్కృతిగా నా
యాత్మ! నిన్ సృజించి
క్షేమ మారోగ్యము నెసగగా
నడిపించి
కష్టములో
బొదివి తెక్కలతో
బ్రోచిన ప్రభునుతింపు
4. అందరు గాంచెదులాగు నీ
స్థితి దీవించి
యాకసమందున నుండి కృపన్
గురిపించి
ప్రేమతో
జూచు నాతండెవ్వడో
శక్తు నా ప్రభు నుతింపు
5. సకలాంతః కరణంబులతోడ
నుతింపు
ఆయన నామ ప్రసిద్ధి

గీర్తింపు
వెలుంగులో
నా బ్రహామ్ సంతతితో
ప్రభునుతింపుమి - ఆమేన్

-జె.నియాండెర్

## 623 *In the cross of christ I Glory*

1. క్రీస్తు సిల్వ నాకు గొప్ప
యౌను, నేనుతింపుదు
సచ్చరిత్రు కాంతి యొప్ప
దాని జుట్టి యుందును
2. నాకు నే విచారమైన
భీతి యైన కల్గినన్
సిల్వ రూప మెందునైన
సంతసింప జేయునన్